# పేదల ఇండ్లను క్రమబద్ధీకరించిన ప్రభుత్వాన్ని కాపాడుకోవాలి

## ఎన్నికల ప్రచారంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్



గాయత్రీహిల్స్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్

బంజారాహిల్స్/హిమాయత్‌నగర్ ,నవంబర్ 21: ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లు కట్టుకున్న పేదలకు జీవో నంబర్ 58, 59 కింద యాజమాన్య హక్కు కల్పించిన బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఖైరతాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం జూబ్లీహిల్స్ డివిజన్ పద్మాలయ అంబేద్కర్‌నగర్, దుర్గాభవానీనగర్, జవహర్‌కాలనీ, గాయత్రీహిల్స్ తదితర బస్తీల్లో దానం నాగేందర్ పర్యటించి కార్నర్ మీటింగ్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ..గతంలో బస్తీల్లో ఇండ్లు కట్టుకుంటే రెవెన్యూ సిబ్బంది, జీహెచ్‌ఎంసీ సిబ్బంది వచ్చి కూల్చేసేవారని, ఎప్పుడు ఎవరు వచ్చి బెదిరిస్తారో అని భయపడుతూ పేదలు బతకాల్సి వచ్చేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్‌ఎస్ ప్రభుత్వం పేదల కోసం జీవో నంబర్ 58కింద ఉచితంగా క్రమబద్ధీకరణ చేసిందన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధిలోనే సుమారు 6వేల మందికి జీవో 58 కింద పట్టాలు ఇచ్చిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. కొంతమంది జీవో 59 కింద దరఖాస్తులు చేసుకోవడంతో వారు డబ్బులు చెల్లించాల్సిందిగా నోటీసులు వచ్చినా ప్రభుత్వంతో మాట్లాడి నోటీసులను ఆపేయించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్, బీఆర్‌ఎస్ నాయకులు మామిడి నర్సింగరావు, బోజిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, విష్ణునాయక్, మాను నాయక్, సుబ్బారావు, వెంకటేష్, శివ, భరత్, స్వామిగౌడ్, డి.సింహం, రుద్రముణి,చంద్రకళ పాల్గొన్నారు.

### ప్రతి పక్షాల డిపాజిట్లు గల్లంతు చేయాలి

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించాలని హిమాయత్‌నగర్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మిగౌడ్,నాయకుడు జి.రామన్ గౌడ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.మంగళవారం అవంతినగర్‌లో ఇంటింటికీ వెళ్లడంతో పాటు వాకర్స్‌ను కలిసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు,బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను వివరించి ఈ నెల 30న జరిగే పోలింగ్‌లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి దానం నాగేందర్‌ను గెలిపించాలని ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు జైస్వాల్, జక్కి, మహేష్, మల్లేశ్ పాల్గొన్నారు.



ఫిలింనగర్‌లోని జ్ఞానీజైల్‌సింగ్‌నగర్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ సీనియర్ నేత మన్నె గోవర్ధన్‌రెడ్డి తదితరులు

### ముమ్మరంగా ఇంటింటా ప్రచారం

బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, వెంకటేశ్వరకాలనీ, సోమాజిగూడ,ఖైరతాబాద్, హిమాయత్‌నగర్ డివిజన్ల పరిదిలోని అన్ని పోలింగ్ స్టేషన్ల పరిధిలో కార్యకర్తలు ఇంటింటికెళ్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి దానం నాగేందర్‌ను గెలిపించాలంటూ కోరారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. ఖైరతాబాద్ బీఆర్‌ఎస్ సీనియర్ నేత మన్నె గోవర్ధన్‌రెడ్డితో పాటు తెలంగాణ ఉద్యమకారులు జూబ్లీహిల్స్ డివిజన్‌లో ప్రచారం నిర్వహించారు.



జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 5లోని దుర్గాభవానీనగర్‌లో నిర్వహించిన సమావేశానికి హాజరైన బస్తీవాసులు



పద్మాలయ అంబేద్కర్‌నగర్ బస్తీలో నిర్వహించిన సమావేశంలో దానం నాగేందర్, కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ తదితరులు



ఫిలింనగర్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ తెలంగాణ ఉద్యమకారులు



అవంతినగర్‌లో వాకర్స్‌తో మాట్లాడుతున్న మహాలక్ష్మిగౌడ్



ఖైరతాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ మంగళవారం జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 5లోని దుర్గాభవానీనగర్ బస్తీలో బంజారా మహిళలతో కలిసి ఉత్సాహంగా స్టెప్పులు వేస్తూ కార్యకర్తల్లో జోష్ నింపారు. – బంజారాహిల్స్,నవంబర్ 21:

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



నారాయణగూడలోని కేశవ మెమోరియల్ జూనియర్ కాలేజీలో అవగాహన కల్పిస్తున్న ఏసీపీ శంకర్‌రాజు

హిమాయత్‌నగర్,నవంబర్21: ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే సురక్షిత ప్రయాణం చేయవచ్చని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్(టీటీఐ) ఏసీపీ జి.శంకర్ రాజు తెలి పారు. మంగళవారం నారాయణగూడలోని కేశవ మెమోరియల్ జూనియర్ కాలేజీలో రోడ్డు భద్రత– ట్రాఫిక్ నిబంధనలు అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని ప్రతి పౌరుడు కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్టవేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. సమాజంలో జరిగే నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## 'మనం సైతం' సేవలు స్ఫూర్తిదాయకం



మనం సైతం ఫౌండేషన్ తరపున చెక్కులు అందజేస్తున్న నిర్మాత దిల్‌రాజు, కాదంబరి కిరణ్‌కుమార్ తదితరులు

బంజారాహిల్స్,నవంబర్ 21: కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకునేందుకు నిరంతరం కృషి చేస్తున్న మనం సైతం ఫౌండేషన్ స్ఫూర్తితో మరింతమంది సేవా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ముందుకొస్తున్నారని ప్రముఖ సినీ నిర్మాత దిల్‌రాజు అన్నారు. మనం సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరుగురు పేదలకు రూ.25వేల చొప్పున ఆర్థిక సాయాన్ని అందించేందుకు ఫిలింనగర్‌లోని ఫిలించాంబర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిర్మాత దిల్‌రాజు, దామోదర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దిల్‌రాజు మాట్లాడుతూ..ఆపదలో ఉన్నవారికి సాయం అందిస్తే ఆ భగవంతుడే తమకు సాయం చేశారని భావిస్తుంటారని, అలాంటి సేవా కార్యక్రమాలను పదేళ్లుగా నిర్వహిస్తున్న కాదంబరి కిరణ్‌కుమార్ అభినందనీయుడున్నారు. ఇప్పటిదాకా సుమారు కోటి రూపాయలకు పైగా మనం సైతం ఫౌండేషన్ ద్వారా దాతల సహకారంతో ఆపదలో ఉన్న వారికి అందజేశామని కాదంబరి కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మాతలు చదలవాడ శ్రీనివాస్‌రావు, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌తోనే దళితులకు న్యాయం

### జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్

బంజారాహిల్స్,నవంబర్ 21: దేశంలో ఎక్కడా లేని విధంగా దళితుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టిన సీఎం కేసీఆర్‌కు అండగా నిలవాలని జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్, బీఆర్‌ఎస్ సీనియర్ నేత మామిడి నర్సింగరావు కోరారు. జూబ్లీహిల్స్ డివిజన్ బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దయ్యాల దాసు ఆధ్వర్యంలో ఫిలింనగర్‌లో దళితుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కే దళితులంతా ఓటేయాలని మామిడి నర్సింగరావు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకులు కాటూరి రమేష్, ఎల్లూరి అశోక్, వెంకటనర్సు, లక్ష్మణ్. దామోదర్, బాలస్వామి, ప్రసాద్, సోనూ పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ డివిజన్ బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ సమావేశంలో మాట్లాడుతున్న మామిడి నర్సింగరావు

**PUBLIC NOTICE**

This is to inform the general public that **Murari Lohia** and **Lohitaksh Lohia** are the owners of House No.1-2-385/5, 1-2-385/5/A, & 1-2-385/5/B, land admeasuring 415 Sq.yds., Situated at Banda Nagar, Gaganmahal, Hyderabad who acquired the same vide Registered sale deed no. 1581/2021 dated 17-02-2021, purchased from K.V.S. Jyotsna Sree, K.Sinduja Vyshnavi and K.Shailaja.
Whoever has gotany claims or rights over the above mentioned property. Please contact J.Sivanesan, Advocate, Contact No. 9393099915 within 7 days from date of publication of this notice.